శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ ఐఏఎస్



**నెల్లూరు అర్బన్,జులై4,ప్రభాతవార్త** గురువారం జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఒ.ఆనంద్ ఐఏఎస్ బుధవారం రాత్రి నెల్లూరుకి చేరుకుని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో బసచేసి నేడు ఉదయం కలెక్టర్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతల తర్వాత విలేకర్లతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకి రావడం చాలా సంతోషంగా ఉందని గతంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉన్నపుడు గూడురు సబ్‌కలెక్టర్‌గా పని చేసి ఆరు,ఏడు సంవత్సరాలు తరవాత మళ్లి రావడం సంతోషంగా ఉందన్నారు.జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలపై దృష్టిపెట్టి అందరూ పనిచేయాలన్నారు.అలాగే ప్రజలు ద్వారా వచ్చిన గ్రీవెన్స్ సమస్యలు వేగవంతంగా పూర్తిచేయాలన్నారు.

## రామకోటయ్య నగర్‌లో దారుణ హత్య

**నెల్లూరు క్రైం, జులై 4, ప్రభాతవార్త** పాతకక్షల నేపథ్యంలో నగర శివార్లలోని రామకోటయ్య నగర్‌లో గురువారం సాయంత్రం ఒక యువకుడిని దారుణంగా హత్య చేశారు. వివరాల్లోకెళితే నెల్లూరు పరిధిలోని రామకోటయ్య నగర్ వద్ద గురువారం సాయంత్రం నీతురాజ్ (23) అనే వ్యక్తిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి పరారయ్యారు. నడిరోడ్డు పైన ఈ ఘటన జరగడం గమనార్హం. కత్తులతో దాడి చేయడంతో శేఖర్ నీతూ రాజ్ అక్కడికక్కడే చనిపోయారు. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు. హత్యకు గురైన వ్యక్తి రామకోటయ్య నగర్‌లోని సుజాత రావు కాంప్లెక్స్‌కు చెందిన వ్యక్తిగా నిర్ధారించారు. పాత వివాదాల నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఐదవ పట్టణ నగర సిఐ వెంకటనారాయణ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనలో నలుగురైదుగురు పాల్గొన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎన్నికల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నూతన జిల్లా కలెక్టర్‌ను కలిసిన రెవెన్యూ అధికారులు



**నెల్లూరు అర్బన్,జులై4,ప్రభాతవార్త** గురువారం జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఒ.ఆనంద్ ఐఏఎస్‌ని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశా రు.అనంతరం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పంట అశోక్ కుమార్‌రెడ్డి,కార్యదర్శి డి.వి రమణయ్య,గ్రామ రెవెన్యూ అధికారులు రవిశేఖర్ ,విష్ణు,గు న్నయ్య,శ్రీహరి,వేణుగోపాల్, రాజేశ్వరి,స్రవంతి,జగదీష్,చిరం జీవి,ఎడుకొండలు,సురేష్,దన య్య, మీర య్య,అజయ్,లక్ష్మీ నారాయణ,కృష్ణారావు,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కలెక్టరేట్‌లో అల్లూరి జయంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్,జులై4,ప్రభాతవార్త** స్వాంత్రతోద్యమంలో అశువులు బాసిన అల్లూరి సీతారామరాజు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు.అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కలెక్టర్‌తో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పాండంగ్రి గ్రామంలో జన్మించిన అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర ఉద్యమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రజా ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకుని జయంతిని ప్రభుత్వం అధికారకంగా జరపడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్,కందుకూరు సబ్‌కలెక్టర్ విద్యాధరి,ఇంచార్జి డిఆర్ఓ పద్మావతి,రెవిన్యూశాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో దొంగతనాలకు పాల్పడే ఇద్దరు నిందితుల అరెస్టు

### రూ. 10 లక్షల సొత్తు స్వాధీనం



**నెల్లూరు క్రైం, జులై 4, ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పాఠశాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను సిసిఎస్, సంఘం స్టేషన్ సిబ్బంది పట్టుకుని వారి వద్ద నుండి రూ. 10 లక్షల విలువచేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన సంబంధించిన వివరాలను గురువారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ సిహెచ్ సౌజన్య వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు గిద్దలూరు మండలం రాచవారిపల్లి గ్రామానికి చెందిన పత్తి వెంకటరత్నం, ప్రకాశం జిల్లా దండుపాలెం గ్రామానికి చెందిన మున్వార్ భాష స్నేహితులు, జల్సాలుకు అలవాటు పడిన వీరిద్దరూ దొంగతనాలను వృత్తిగా చేసుకున్నారు. బద్వేలు, మర్రిపాడు ఇతర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో వస్తువులను దోచుకెళ్లేవారు. గతంలోను వీరిపై పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదై ఉన్నాయి. ఈ క్రమంలో నిందితులపై నిఘా ఉంచిన పోలీస్ అధికారులు సిబ్బంది, నిందితులపై నిఘా ఉంచిన పోలీస్ అధికారులు సిబ్బంది, నిందితులిదరినీ అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 10 లక్షల విలువచేసే సీలింగ్ ప్యాన్లు, కంప్యూటర్ సామాగ్రి, ఏసీలతో పాటు చోరికి ఉపయోగించిన రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ చూపిన సిసిఎస్ అధికారును, కింగ్ స్టేషన్ పోలీస్ సిబ్బందిని ఆమె అభినందించి రివార్డులు అందజేశారు.

## వెలుగొండ అడవుల్లో చిరుతపులి సంచారం



**మర్రిపాడు,జులై4,ప్రభాతవార్త :** నెల్లూరు-కడప సరిహద్దు ప్రాంతంలోని మర్రిపాడు మండల ప్రాంతంలోని వెలిగొండ అటవీ ప్రాం తంలో ఒక పెద్ద పులి , చిరుతపులి రెండూ సంచరిసు ్తన్నట్లు అధికారులు గురువారం ధృవీకరించారు. ఫారెస్ట్ అధికారులు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సిసిఫోటోల్లో సంచార ఆనవాళ్ళు లభ్యమైనట్లు సమాచారం. ఇటీవల జిల్లా కేంద్ర ప్రాంతంలో బద్వేల్ నుంచి నెల్లూరుకు వస్తున్న ఒక కారుపై చిరుతపుల్లి అడ్డు రావడం ఆకారు దెబ్బతినడం జరిగింది. ఈసంఘటన ఈప్రాంతంలో తీవ్ర సంచలనం కలిగించింది. వెలిగొండ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈగాలింపుల్లో ఎక్కడా చిరుతపల్లి సంచార ఆనవాళ్ళులేవని అధికారులు పత్రికా ముఖం ధృవీకరించారు. దాంతో వెలిగొండ సమీప ప్రాంతాల ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ఈ సంఘటన తర్వాత వెలిగొండ అటవీప్రాంతంలో అధికారులు స్ట్రైకింగ్‌ఫోర్స్ పెద్ద సంఖ్యలో అటవీ ప్రాంతంలో సిసికెమెరాలను అమర్చారు. దీంతో మర్రిపాడు మండల పరిధిలోని కదిరినాయుడుపల్లి గ్రామానికి పడమరగా పెద్ద బావి ప్రాంతంలో పెద్ద పులి, చిరుతపులి రెండూ సంచరిస్తున్నాయని సిసిఫోటోల్లో స్పష్టంగా వాటి సంచార కదలికలు లభ్యమైనట్లు మర్రిపాడు డిప్యూటీ రేంజ్ అధికారి రవీంద్రవర్మ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈనేపథ్యంలో చిరుతపులి, పెద్దపులి సంచార కదలికలు చుట్టుప్రక్కల ప్రచారం కావడంతో వెలిగొండ అటవీప్రాంతానికి సమీప గ్రామాలైన పడమటినాయుడు, కదిరినాయుడుపల్లి, సింగనపల్లి, బ్రాహ్మణపల్లి, నాగినేని గుంట తదితర గ్రామాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. అటవీప్రాంతంలో వర్షాలు లేకతీవ్రంగా తాగునీటి ఎద్దడి ఏర్పడడంతో ఇలాంటి భయంకరమైన మృగాలు రోడ్డుపైకి రావడంతో ప్రజలు వణికిపోతున్నారు. ఫారెస్ట్ అధికారులు వెలిగొండ ప్రాంతంలో పెద్దపులి, చిరుతపల్లి సంచారం ఉన్నాయని, ఈ అడవులవైపు పశువులు కాపరులు ఎవరూ వెళ్ళరాదని తెలిపారు.

## జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్



**నెల్లూరు అర్బన్,జులై 4,ప్రభాతవార్త** గురు వారం జిల్లా కలెక్టర్‌గా పదవీబా ధ్యతలు స్వీకరించి నఒ.ఆ నంద్ ఐఏఎస్ బాధ్యతలు తర్వాత నెల్లూరు జిల్లా కోర్డులో జిల్లా జడ్జి మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్

## పిన్నెల్లిని పరామర్శించేందుకు వచ్చిన మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి

**జగన్‌ను కలిసేందుకు భారీగా వచ్చిన అభిమానులు**
**టిడిపి హయాంలో రాష్ట్రం రావణకాష్టగా మారింది**
**ప్రజలు మోసపోయారు బుద్ధి చెప్పే రోజు త్వరలోనే ఉంది**
**యాక్షన్‌కి రియాక్షన్ తప్పదు టిడిపిని హెచ్చరిక చేసిన జగన్**





**నెల్లూరు రూరల్, జులై 4, ప్రభాతవార్త** ఎన్నికల తర్వాత మొదటిసారి నెల్లూరుకి విచ్చేసిన జగన్మోహన్ రెడ్డికి జిల్లా నాయకులు, అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. నెల్లూరు రూరల్ కనపర్తిపాడులోని జడ్పిహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్‌లో హెలికాప్టర్‌లో దిగిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అంబటి రాంబాబును జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లాలో పలువురు నాయకులు స్వాగతం పలికారు. పెరేడ్ గ్రౌండ్‌లో దిగిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసేందుకు భారీగా అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. కనపర్తిపాడు నుండి రోడ్డు మార్గంలో భారీ కాన్వాయ్‌తో నెల్లూరు జిల్లా జైలుకు విచ్చేశారు. ఎన్నికల్లో ఈవీఎంలు ధ్వంసం కేసులో అరెస్టు అయిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించారు. అనంతరం బయటికి వచ్చి జిల్లా జైలు వద్ద విలేకరులతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై అటంటూ మర్డర్ లాంటి కేసులు పెట్టి అన్యాయంగా జైల్లో నిర్బంధించడం సరైన చర్య కాదని వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలే టిడిపి ప్రభుత్వం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేవలం తెలుగు దేశం పార్టీకి ఓటు వేయలేదన్న కారణంతో ఆస్తులు ధ్వంసం చేస్తూ దొంగ కేసులు పెడుతున్నారని తెలిపారు. కొట్టేది వారే కేసులు పెట్టేది వారే.. వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితి ఎక్కడా లేదని వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో కులం చూడలేదు మతం చూడలేదు. ఎవరికి ఓటు వేశారు అనేది కూడా చూడలేదు. అర్హత ఒక్కటే ప్రామాణికంగా తీసుకుని ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాలను డోర్ డెలివరీ చేసిన ప్రభుత్వం వైఎస్ఆర్‌సిపి అని ఆయన అన్నారు. అన్యాయంగా రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నారన్నారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితి తీసుకొచ్చిన చంద్రబాబు నాయుడుకి ప్రజలే బుద్ధి చెప్పారని ఆయన తెలిపారు. ప్రజా వ్యతిరేకతతో వైసిపి ఓడిపోలేదని కేవలం చంద్రబాబు చెప్పిన మోసపూరిత హామీలు ప్రజలు నమ్మి మోసపోయారని అన్నారు. గతంలో రైతు భరోసా పేరుతో రైతులకు అండగా నిలిచిన వైసిపి ప్రభుత్వం ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ఏర్పడ్డాక ఖరీఫ్ సీజన్ మొదలైన రైతులకు అందించే రైతు భరోసా అతీగతి లేని స్థితిలో ఉందని అన్నారు. జగన్ ప్రభుత్వం గతంలో అమ్మ ఒడి పేరుతో చిన్నారికి 15000 అందిస్తుంటే టిడిపి ప్రభుత్వం ప్రతి పిల్లాడికి అందిస్తానని మోసపూరిత మాటలు చెప్పిందని దానిపై స్కూలు మొదలైన పట్టించుకునే నాథుడే లేదన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్క చెల్లెమ్మకు 1500 ఇస్తానన్న హామీని నెరవేర్చడని ఆయన ప్రభుత్వాన్ని సూచించారు. రాష్ట్రంలో చేయాల్సిన సంక్షేమం అభివృద్ధి పక్కన పెట్టి కక్షపూరితంగా తెలుగుదేశం ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. మాచర్లలో జరిగిన ఘటనపై ఆయన స్పందిస్తూ మాచర్ల సమస్యాత్మక ప్రాంతం అని తెలిసి ఆ బూత్‌లో ఒకే ఒక్క హోంగార్డుని పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఆబూతులో అన్యాయం జరుగుతుందని దాన్ని ఆపేందుకు వెళ్లిన ఎమ్మెల్యే ఈవీఎం పగలగొట్టారు. అన్యాయం జరుగుతుందని చూసి తట్టుకోలేక ఈవిఎం ధ్వంసం ఎమ్మెల్యే చేశారని తెలిపారు. ఈవీఎం పగలగొట్టిన కేసులో బెయిల్ వచ్చిందని చెప్పారు. కానీ అక్రమ కేసులు మనయిం చారని కారంచేడులో జరిగిన ఘటనకు మాజీ ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేకపోయినా టిడిపి నాయకులకు చిన్న రాయి తగలగానే అది ఓ చిన్న ఘటన జరిగిందో లేదో కూడా తెలియని పరిస్థితిలో 14న జరిగితే ఘటన జరిగితే తొమ్మిది రోజుల తర్వాత 23తారీఖున సిఐ హత్యాయత్నం కేసుబనా యించడం జరిగిందని ఘటనా స్థలంలో లేని పిన్నె ల్లి రామకృష్ణారెడ్డిపై కేసు బనాయించారని తెలి పారు. చేతనైతే మంచి చేయండికానీ కక్షపూరిత రాజకీయాలుచేయొద్దని టిడిపి నాయకులకు హితవు పలికారు.ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు చేస్తే రాష్ట్రంలో కొత్త సాంప్రదాయానికి నందిబలికే పరి స్థితి ఉంటుందని రాబోయే రోజుల్లో ఇలాంటి పరి స్థితి మళ్లీ రిపీట్ అవుతుందని అటువంటి తప్పుడు సాంప్రదాయాన్నిఇకనైనా ఆపండిఅంటూహెచ్చరించారు .యాక్షన్‌కిరియాక్షన్‌తప్పకుండా ఉంటుందన్నారు .

## నగరపాలక పంచాయితీ సమావేశంలో రెండు అజెండాలకు అంగీకారం

### పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తాం ; చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి జులై 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ సాదారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు మొట్టమొదటగా ఆమె మాట్లాడు కోవూరు నియోజకవర్గం శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకు అతీతంగా తాము కూడా అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు. పేద



కోసం అన్నా క్యాంటన్ ఏర్పాటుకు మొదట ఆమోదం తెలుపుతున్నట్లు తెలిపారు.అలాగే బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో సీజనల్ వ్యాధులు ప్రబల డయోరియా,డెంగ్యూ వంటివి ప్రభలకుండా చర్యలు తీసుకునే విషయం కౌన్సిలర్లు అందరు ఏకగ్రీవంగా అంగీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు కొన్ని సమస్యలను సభ దృష్టికి తీసుకొని వచ్చారు. కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో డ్రైనేజి వ్యవస్థ బాగులేదని దానిని బాగుచేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అసంపూర్తిగా ఆగిపోయిన పాతమున్సిపాల్టీ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. అనంతరం కౌన్సిలర్ యానాదిరెడ్డి మాట్లాడుతు మార్కెట్ వద్ద వున్న ట్యాంకును తొలగించాలని అన్నారు. కౌన్సిలర్ ప్రమీలమ్మ మాట్లాడుతు మున్సిఫల్ ఆక్రమణలు నేను చెబితే పట్టించుకోలేదు.ఎమ్మెల్యే చెప్పిన తరువాత అధికారులు స్పందించారని విమర్శించారు. కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్ మాట్లాడుతు మలిదేవి బ్రిడ్జి పూర్తి చేయించాలని కోరారు. కౌన్సిలర్ అందెప్రత్యూషా మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని సెంట్రల్ లైటింగ్ డివైడర్ పైన వున్న క్రోనోక్రోటాపస్ చెట్లు చాలా ప్రమాదకరమని వాటిని తొలగించాలని కోరారు. కౌన్సిలర్లకు తెలియకుండా పనులు మంజురు చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా హాల్ వద్ద డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని కోరారు. కౌన్సిలర్ బెల్లం మల్లారెడ్డి మాట్లాడుతు మావార్డులో రోడ్డు డౌన్ అయిపోయిందని ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే ఆయన పలు సమస్యలు సభ దృష్టికి తీసుకొని వచ్చారు. అలాగే కౌన్సిలర్ శ్రీదేవి పలు సమస్యలు సభ దృష్టికి తీసుకొని వచ్చారు.
కౌన్సిలర్ అడిగిన ప్రశ్నిలన్నింటికి కమీషనర్ రమణబాబు మాట్లాడుతు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాను సారం యాక్షన్ ప్లాన్ తయారు చేస్తామని,కౌన్సిలర్లు అడిగిన సమస్యలన్ని పరిష్కరిస్తామని తెలిపారు. ఇచ్చారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీకి సంబంధించిన స్థలాలను గుర్తించి అక్కడ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు ,మున్సిఫల్ అధికారులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాల సాధనలో అధ్యాపకుల కృషి అభినందనీయం



**నెల్లూరు,జులై4 ప్రభాతవార్త-విద్య** ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నీట్ పరీక్షా ఫలితాల్లో తమ విద్యాసంస్థలు జాతీయస్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించటం గర్వకారణమని ఇందుకోసం తమ అధ్యాపకులు చేసిన కృషి అభినందనీయమని నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస ్కర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక హరినాధపురంలోని ఆయన కార్యాలయంలో నారాయణ మెడికల్ అకాడమీ అధ్యాపకుల బృందం విబిఆర్‌ను మద్యారపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా మేమిరెడ్డి మాట్లాడుతు ప్రతి ఏటా తమ విద్యార్థులు ఐఐటి, జేఈఈ, నీట్, ఎప్‌సెట్ తదితర అన్నీ పోటీ పరీక్షల్లో ప్రతిభను చాటుతున్నారన్నారు. ఇందులో భాగంగా డాక్టర్స్ కావాలనుకునే వారికి ప్రవేవ పరీక్షలు నిర్వహించే నీట్ కు తమ విద్యార్థి జాతీయస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి సత్తా చాటటం జరిగిందన్నారు. ఇందుకోసం తమ అధ్యాపకులు అవిశ్రాంతంగా కష్టపడ్డారన్నారి కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబుని హెచ్చరిస్తే నీ అంతు చూస్తాం



**నెల్లూరు, జులై 4,ప్రభాతవార్త -వైద్యం** ఈవీఎంని పగలగొట్టిన వ్యక్తిని అరెస్టు చేయకుండా అలాంటి గుం డాకి సన్మానాలు చేస్తారా జగన్ మోహన్ రెడ్డి అంటూ తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం నగరంలోని వేదయపాలెంలో ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎం నిపగలగొట్టి, సీఐపై హత్యాయత్నం చేస్తే తప్పు లేదం టూ వైసిపి నేత జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందన్నాడు. ఈవిఎంని పగలగొట్టి సిఐ పై హత్యాయత్నం చేసిన ఒక రౌడీని అన్యాయంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారంటూ చంద్రబాబు నాయుడుకి ఇలాంటి పని చేస్తే మర్యాదగా ఉండదంటూ జగన్ హెచ్చరిస్తున్నానని చెప్పడం అతని నియంత పోకడలకు ఈ మాటలు నిదర్శనం అన్నాడు. మరోసారి చంద్రబాబు నాయుడుని మాట్లాడితే తగిన మూల్యం చెల్లిం చుకోవాల్సి ఉంటుందని జగన్‌ని సోమిరెడ్డి హెచ్చరించారు. పాపాలు చేశారు కాబట్టే ఈ రోజు ఫలితం అనుభవిస్తున్నా ఉన్నాడు. పిన్నెల్లి పరామర్శ కోసం నెల్లూరుకు వచ్చిన మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి హితబోధలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నాడు. ఆయన అన్నీ డోర్ డెలివరీ చేశారంట. అవును నిజమే, డ్రైవర్ సుబ్రమణ్యం డెడ్ బాడీని కూడా డోర్ డెలివరీ చేశారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కేసులో చిన్నరాయి కారణంగా సిఐ తల పగిలిందంట ఈయన మీద చిన్నగులకరాయి పడిందని విజయవాడ యువకుడిని నెల్లూరులో ఇదే జైలులో పెట్టిన విషయం మాత్రం గుర్తులేదా భజంపై బఠాని గింజంత గాయం లేకపోయినా కోడికత్తి కేసులో శ్రీను పై కనికరం లేకుండా ఐదేళ్ల జైలులో పెట్టించారు. కుటం చూడలేదంట, మతం చూడలేదంట. పార్టీ చూడలేదంట. ఇది కూడా నిజమే ఒక రామోజీరావు, ఒక అమర్ రాజా ఎఫ్యాక్టరీ, సంగం డెయిరీ, రఘు రామకృష్ణంరాజు, అచ్చెన్నాయుడు చివరకు చంద్రబాబు నాయుడిని కూడా వదిలి పెట్టకుండా కక్షసాధింపుల్లో అందరినీ సమానంగా చూశారు. ఈవీఎం పగలకొడితే తప్పేమిటని ఒక సిఎంగా పనిచేసిన వ్యక్తి అనడం చాలా దురదృష్టకర పరిణామం ప్రజాస్వామ్యం చట్టం. ఎన్నికల కమిషన్‌పై జగన్మోహన్ రెడ్డికి కనీస గౌరవం లేదు. చంద్రబాబు నాయుడు అనుభవిస్తారంటూ శాపనార్ధాలు పెట్టడం కాదు. మీరు చేసిన పాపాలకు వచ్చే ఎన్నికల వరకు వైసిపి ఉంటుందో.. లేదో చూసుకోండి మీరు మంచి చేసి ఉంటే ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకు ఎందుకు పరిమితం చేశారో ఆలోచించుకోండి వైసిపి ఐదేళ్ల పాలన ్లో అనేక దుర్మార్గాలకు పాల్పడ్డారు. కాబట్టే పాపాలకు ప్రాయశ్చితం అనుభవిస్తున్నారు.

## మందాటి చెరువులో ఆక్రమణలు తొలగింపు !

**మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డిలకు పెద్ద షాక్ !!**
**కదిలిన యంత్రాంగాలు...జెసిబిలతో ఆక్రమణలు ధ్వంసం !!!**



**కావలి, జులై 4 ప్రభాతవార్త** కావలి పట్టణ నడిబొడ్డున వున్న మందాటి చెరువులో చోటుచేసుకున్న పక్కా ఆక్రమణలను మున్సిపల్ అధికారులు గురువారం జెసిబిలతో ధ్వంసం చేశారు. ఆక్రమణలను నేలమట్టం చేశారు. వైసిపి పాలనలో ఆనాటి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన అనుచరుడు, షాడో ఎమ్మెల్యేగా వ్యవహరించిన మన్నెమాల సుకుమార్‌రెడ్డిల సొంత బంధువులు, అనుయాయులు కోట్లాది రూపాయలు విలువ చేసే మందాటి చెరువు స్థలం కబ్జా చేశారు. షాపులు, నిర్మాణాలు పక్కాగా చేపటారు. మందాటి చెరువు ఆక్రమణలకు గురవుతుందని పత్రికలు ఘోషించినా అధికార యంత్రాంగాలు ప్రేక్షక పాత్ర పోషించాయి. దీంతో ఆక్రమణలు పెరిగిపోయాయి. అంతేకాకుండా రెవెన్యూ, మున్సిపల్ అనుమతులు లేకుండా పక్కా భవనాలు చోటుచేసుకున్నాయి. కొన్ని వాటికి ఆనాటి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి శంఖుస్థాపనలు చేశారు. కోట్లాది రూపాయలు విలువ చేసే మందాటి చెరువు స్థలం కబ్జాకు గురై నిర్మాణాలు చేపట్టడం చర్చనీయాంశానికి దారితీసింది. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రభుత్వ ఆస్తుల్ని పరిరక్షించాలని, ఆక్రమణలను తొలగించాలని అధికారుల్ని ఆదేశించడంతో అధికార యంత్రాంగాలు చర్యలు చేపట్టేందుకు రంగం సిద్ధం చేశాయి. ఎట్టకేలకు అధికార యంత్రాంగాలు ఒకే తాటిపై నిలబడి గురువారం జెసిబితో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది ఆక్రమణలు తొలగించారు. ప్రస్తుత ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నివాసానికి వెళ్లే దారిలో ఆనుకొని వున్న మందాటి చెరువులో చోటుచేసుకున్న ఆక్రమణలను అధికారులు యథేచ్ఛగా తొలగించారు. దీంతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ఆయన అనుచరుడు సుకుమార్‌రెడ్డిలు ఖంగుతినాల్సి వచ్చింది. కావలి పట్టణంలో పాపిరెడ్డి చెరువులో ఆక్రమణకు గురైన వాటిని ఇటీవల తొలగించారు. ఇప్పుడు మందాటి చెరువులో పక్కా ఆక్రమణలను మున్సిపల్ అధికారులు నేలమట్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి పాపిరెడ్డి చెరువును ఆక్రమణల చెర నుంచి కాపాడాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. ఆ ప్రాంతంలో మళ్లీ ఆక్రమణలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు చేపట్టాలని కావలి ప్రజలు కోరుతున్నారు.అక్రమ నిర్మాణాల ప్రక్షాళనపై అధికారులు దృష్టి సారించడంతో ప్రజల ప్రశంసలందుకుంటున్నారు. ఈ ప్రక్షాళన ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

## అందరి సహకారంతో విఎస్‌యూ అభివృద్ధికి కృషి



**వెంకటాచలం జూలై 7 ప్రభాతవార్త :** అందరి భాగ స్వామ్యంతో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయాని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ సునీత తెలిపారు.మండల పరిదిలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశము ఏర్పాటు చేసి మాట్లడారు.2008 సంవత్సరంలో నెల్లూరు నగరంలో అద్దె భవనంలో ప్రారంభమైన యూనివర్శిటి 15 ఏళ్లుగా అంచెలంచెలుగా కాకుటూరు వద్ద సోంత భవనాలలోకి రావడం జరిగిందన్నారు.రాష్ట్ర చరిత్రలో తోలి విడతలో న్యాక్ ఏ,గ్రేడ్ సాదించి విశ్వవిద్యాలయం ఘనత దక్కించుకుంది.రాజకీయ నాయకులు,ఆద్యాపక, ఆద్యాపకేతర శిబ్బంది కృషితో ఎంతో అబివృది జరిగిందన్నారు.విద్యార్దులకు హస్టల్,డిజటల్ క్లాస్ రూమ్‌లు,అంతర్గత రోడ్లు మౌలిక వసతులు ఏర్పాటు కానున్నాయన్నారు.సర్వేపల్లి వాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కలిసి నప్పుడు ఎంతో అప్యాయంగా యూనివర్శిటి అబివృద్ధి గురించి వివరించటం జరిగిందన్నారు త్రాగునీటి సమస్యలు ఉందని తెలపడంతో సంబందిత అదికారులకు అదేశాలు ఇచ్చి సమస్య వెంటనే పరిష్కోరించాలన్నారు. కళశాల ప్రిన్సిపాల్ ఆచార్య విజయ, డిప్యూటి రిజిస్ట్రార్ సాయి ప్రసాద్‌రెడ్డి, అస్టింట్ రిజిస్ట్రార్ సుజయ్‌కుమార్, పరీక్షల నియంత్రదికారి మదుమతి, విజయనందబాబు, నీలమణి కంఠ,ఉదయ శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## జలశక్తి పనులతో నీటిని ఓడిసి పట్టడమే లక్ష్యం



**వరికుంటపాడు,జూలై 4 ,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం జలశక్తి అభియాన్ కార్యక్రమము ద్వారా నీటిని ఓడిసి పట్టడమే లక్ష్మమని కేంద్ర జలశక్తి అభియాన్ జాయింట్ సెక్రటరి సచిద్ర కుమార్ అన్నారు.గురువారం మండలం లోని రామాపురం గ్రామంలో కేంద్ర జలశక్తి బృందం పర్యటించి అక్కడ జరిగిన పనులను పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు.రామాపురం పంచాయతీలోని రామరాజు కుంట వద్ద 10,50,863 రూపాయలతో చేసిన జలశక్తి పనుల వలన రైతులకు ఉపయోగపడుతుందా అని కేంద్ర జలశక్తి అభియాన్ జాయింట్ సెక్రటరి సచిద్రకుమార్ మండల ఉపాధి హామి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కుంట విస్తిర్ణం ఎంత,కుంట క్రింద సాగులో ఉన్న భూమి ఎంత అంటూ ప్రశ్నించారు.గ్రౌండ్ వాటర్ శాతం పెరిగిందా అని ఆరా తీసారు.సంబందిత అధికారుల తెలిపిన వివరాలతో ఆయన సంతృప్తి చెంది,భాగా పని చెస్తున్నారంటూ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ముందే జలశక్తి పథకం ద్వారా చేపట్టిన పనుల ద్వారా ఎంత మాత్రం ఉపయోగమో పరిశీలన చేయడం జరిగిందన్నారు.నీటి వనరుల వినియోగం ..సద్వినీయోగం పై ప్రత్యేక శ్రద్ద వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమములో ప్రత్యేక అధికారులు లక్ష్మినారాయణ,లోకేష్,డ్వామా పిడి డి.శ్రీనివాసరావు,అడిషనల్ పిడి విజయలక్ష్మి,ఎంపిడిఓ వెంకటకృష్ణకుమారి,ఎపిడి లు గాయత్రిదేవి ,మృదుల,శంకర్‌నారాయణ,ఎపిఓ అజంఖాన్,ఈసి వెంకటేశ్వర్లు,టిఎ లు హజరత్,మూర్తి,ఏడుకొండలు,ఎఫ్ఎ నాగమణి తదితరులు పాల్గోన్నారు.

## సోమిరెడ్డి విజయవంతంతో తిరుమలకు పాదయాత్ర



**ృమనుబోలు, జులై 4, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలవడం, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడంతో చెర్లోపల్లి టీడీపీ యువనేత పొన్నూరు అశోక్ ఆధ్వర్యంలో 30 మంది గురువారం ఉదయం చెర్లోపల్లి నుండి తిరుమలకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కు చెల్లించుకుని ఈ బృందం మళ్లీ చెర్లోపల్లికి చేరుకుంటారు. ఆ గ్రామానికి చెందిన అశోక్ సోమిరెడ్డి గెలవాలని తీవ్రంగా కృషి చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలుపు కోసం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి ప్రచారానికి వచ్చిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఐదు గుర్రాలను తెప్పించి బీజేపీ, జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రచారం చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. మండలంలో ఈ విధంగా పొన్నూరు అశోక్ ఒక్కడే చేయడం విశేషం. అదే సమయంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజయం సాధించడం జరిగింది. ఇందు కోసం తన స్నేహితులు, బంధులు, పార్టీ నాయకులతో కలిసి తిరుమల పాదయాత్రకు మొక్కు చెల్లించేందుకు శ్రీకారం చుట్టారు. ఆ గ్రామ టీడీపీ సీనియర్ నేత కలికి వేణుగోపాల్‌రెడ్డి వీరికి జెండా యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, టీడీపీ సీనియర్ నేత పొన్నూరు రామకృష్ణయ్య, వెందోటి భాస్కర్‌రెడ్డి, ఆ గ్రామ టీడీపీ నాయకులు అమర్, చెన్నూరు చంద్రశేఖర్‌రెడ్డి, టీడీపీ నేతలు కలికి సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ సభ్యత్వ నమోదు



**చేజర్ల జులై 4 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేజర్ల మండశాఖ యూటిఎఫ్ ఆద్వర్యంలో శుక్ర వారంపాఠశాలలో పనిచేస్తున్న ఉపా ధ్యాయులకు సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని యుటిఎఫ్ నాయకులు పలు పాఠశాలలో పనిచేస్తు న్నటు వంటి ఉపాధ్యాయులకుసభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. అనం తరం యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతు నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉపాధ్యాయుల ఖాళీ లను భర్తి చేయుటకు మెగా డిఎ స్సిపై తొలి సంతకం చేయడంపై సిఎం చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నూతన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అడ్డంకిగా వున్న జివో నెంబర్ 117 ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు. ఉన్నత పాఠశాలలో తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాలను కొనసాగించాలని అన్నారు.అలాగే వివిధ కారణాల వల్ల కారణంగా ఉపాధ్యాయ ఖాళీలను సర్దుబాటు చేయాలని తెలియజేశారు.తల్లికి వందనం కార్యక్రమం ప్రభుత్వ పాఠ శాలలో చదివే విద్యార్దులకు మాత్రమే వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మాదాల రవి బాబు, యుటిఎఫ్ మండల్యాక్షులు కృష్ణారెడ్డి,యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎన్ రమణయ్య, సీనియ ర్నాయకులు సుబ్రమణ్యం,సాధిక్, బుజ్జయ్య, వెంకటేశ్వర్లు,నరహరి, జి సుబ్రమణ్యం,సుధాకర్,శంకర్ తదితర ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## కక్ష్య సాధింపులే లక్ష్యంగా టిడిపి



**నెల్లూరు క్రైం, జులై 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కక్ష్య సాధింపు చర్యలే లక్ష్యంగా అధికార టిడిపి ప్రభఉత్వం వ్యవహరిస్తోందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపి ంచారు. గురువారం నెల్లూరు కేంద్ర కారాగా రంలో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డిని ఆయన కలిసి పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వం ప్రజలకు ఎంతో మంచి చేసిందని, మంచి చేసి నందుకే తమను ఓడించారెమోనని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు ఆయన్ను గెలిపించారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాడులు ఆపాలని గతంలో విన్నవించామని, అయినా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. ఇకనైనా పద్ధతి మార్చుకొని దాడులు ఆపకపోతే ప్రతిచర్యలు తప్పక ఉంటాయని హెచ్చరిస్తున్నామన్నారు. రాబోయేది తిరిగి తమ ప్రభుత్వమే అని, మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పిన్నెల్లి రామచంద్రారెడ్డి పై అక్రమ కేసులు పెట్టారని, సిఐపై దాడి, ఈవిఎంలను ధ్వంసం చేసినట్లుగా పది సెక్షన్ల కింద అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మాచార్ల నియోజకవర్గం పాల్వాయి గేటు సమీపంలోని పోలింగ్ బూత్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాల ఓట్లు వేయనీయకుండా టిడిపి నాయకులు అడ్డుకుంటూ ఉండడంతోనే ఆ ఘటన జరిగిందని వివరించారు. దీనిపై 10 సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం దారుణం అని విచారం వ్యక్తం చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అక్రడ ప్రజలు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయనకు ప్రజాధారణ ఎంత ఉందో ఇట్టే అర్థం అవుతోందని గుర్తు చేశారు. అక్రమ కేసులు పెట్టినంతమాత్రాన భయపడేది లేదని స్పష్టం చేశారు. ఇకనైనా తెలుగుదేశం పార్టీ ఇటువంటి అక్రమ చర్యలకు పాల్గొనవద్దని హితవు పలికారు. పిన్నెల్లిని కలిసిన వారిలో మాజీ మంత్రులు అనిల్ కుమార్ యాదవ్, కాకాణి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేయండి



**రాపూరు,జూలై4ప్రభాతవార్త :** యంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని యం.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షుడు చింతగుంట అంకయ్య కోరారు. గురువారం ఆయన రాపూరులో మాట్లాడుతూ యంఆర్ పిఎస్ వ్యవస్థాపక ఆధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా నాయకుల సూచనలతో ఈ నెల 7వ తేది యంఆర్‌పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాపూరులో నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదే రోజు రాపూరు ఆరుంధతీయ వాడలో యంఆర్‌పిఎస్ నూతన జెండా అవిష్కరణ వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన మండల కమిటీ ఆధ్యక్షుడు ప్రేమ్ కుమార్ మాదిగ, గ్రామ ఆధ్యక్షుడు మంగళపురి వెంకటేష్ మాదిగ,ఎం.ఎస్.సి ఆధ్యక్షుడు చింతగుంట శ్రీనివాసులు ,ఉపాధ్యక్షులు తాడి రాజా మాదిగ, యూత్ ఆధ్యక్షుడు పచ్చిగళ్ల బాబు మాదిగ, ఉపాధ్యక్షుడు ఎసుపోగు పెంచలయ్య మాదిగ, ప్రధానకార్యదర్శి పామర్తి అశీర్వదం మాదిగ, కార్యదర్శి పచ్చిగళ్ల విజయ మాదిగ, తదితరులున్నారు.

## సీతారామరాజు 126 వ జయంతి వేడుకలు



**చేజర్ల జులై 4 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చేజర్లలోని తహసిల్దారు కార్యాలయంలో మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దారు కార్యాలయంలో శుక్రవారం అల్లూరు సీతారామరాజు చిత్రపటానికి తహసిల్దారు కె.గోపి కృష్ణా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం తహసిల్దారు మాట్లాడుతు స్వాతంత్ర ఉద్యమంలో అల్లూరు సీతారామరాజు చేసిన సేవలను కొనియాడారు.అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారా మరాజు గురించి విద్యార్దులకు వివరించారు .ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వినయ్ , కళాశా ల ప్రిన్సిపల్ కె. సాలమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి పి.యల్లయ్య, అద్యాపకులు ఎస్కె సందాని బాషా, అద్యాపకులు, విద్యార్దులు పాల్గోన్నారు.

## ఈ నెల 8న విద్యుత్ అధాలత్



**నెల్లూరు, జూలై 4, ప్రభాతవార్త – వైద్యం :** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సి) ఆదేశాలతో నెల్లూరు టౌన్ డివిజన్ నందు ఈ నెల 8వ తేది సోమవారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు నగరంలోని స్కాడా బిల్డింగ్, విద్యుత్ భవన్‌లో ప్రత్యేక విద్యుత్ అధాలత్ నిర్వహిస్తున్నట్లు నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) అధ్యక్షులు వి. శ్రీనివాస ఆంజనేయ మూర్తి, రిటైర్డ్ జడ్జి, ఆర్థిక సభ్యులు కె. రామ్ మోహన్ రావు, సాంకేతిక సభ్యులు ఎస్ఎల్ అంజనీ కుమార్, స్వతంత్ర సభ్యులు జి. ఈశ్వరమ్మ పాల్గొంటారని తెలిపారు. అదే విధంగా ఈ అధాలత్‌లో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన అధికారులు హాజరవుతారని తెలిపారు. నెల్లూరు టౌన్‌కు సంబంధించిన విద్యుత్ వినియోగదారులు వారి సమస్యను రాతపూర్వకంగా ఫిర్యాదు ద్వారా తెలియపరచి వారి సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బడుగు వర్గాల బాలికలకు హాస్టల్ వసతి కల్పించాలి



**కావలి, జులై 4 ప్రభాతవార్త :** బడుగు వర్గాల బాలికలకు హాస్టల్ వసతి కల్పించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి తెలిపారు. గురువారం బాలికలతో కావలి ఆర్డీవో శీనానాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటి నుండి దళిత, గిరిజన, వెనుకబడ్డ బడుగు వర్గాల బాలికలకు సంక్షేమ హాస్టళ్లలో సీట్లు లేక అల్లాడిపోతున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను దూర ప్రాంతాలలో వున్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు పంపించలేక వేదనకు గురవుతున్నారన్నారు. గత వైసిపి పాలనలో సాంఘిక సంక్షేమ శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. అల్లూరు లాంటి వెనుకబడిన ప్రాంతంలో కూడా బాలికల హాస్టల్ లేకపోవడం అన్యాయమన్నారు. సాంఘిక సంక్షేమ సర్వశిక్ష అభియాన్ అధికారిణుల చుట్టు వందలాది మంది పిల్లలు తిరుగుతున్నారన్నారు. అయినా వారు పట్టించుకోవడం లేదన్నారు. తమ జీతాలు వస్తున్నాయా లేదా అని చూసుకుంటున్నారే తప్ప సీట్ల సర్దుబాట్లు చేయడం లేదన్నారు. తిప్ప వద్ద వున్న గురుకుల పాఠశాల వద్దకు వందలాది మంది వచ్చిపోతుంటే కనీసం అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. పిల్లల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమంలో నక్కా హజరత్తయ్య, శ్రీనివాసులు, జరుగుమల్లి విజయరత్నం తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని అనధికార నిర్మాణాలను తొలగిస్తాం !

**కావలి, జులై 4 ప్రభాతవార్త :** కావలి పురపాలక సంఘ పరిధిలో ఎటువంటి అనుమతి లేకుండా అనధికారికంగా నిర్మించిన నిర్మాణాల్ని తొలగిస్తామని, అందుకు అయ్యే ఖర్చులు ఆక్రమణదారులే భరించాలని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ హెచ్చరికలు చేశారు. గురువారం ఆయన మాట్లాడారు. కావలి మందాటి చెరువులో చోటుచేసుకున్న ఆక్రమణలకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారన్నారు. దీంతో మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది జెసిబితో అనధికార ఆక్రమణలను తొలగించడం జరిగిందన్నారు. కావలి పట్టణ పరిధిలో ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు బనాయించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ హెచ్చరికలు చేశారు.

## అల్లూరికి ఘన నివాళి అర్పించిన బాబు



**నెల్లూరు, జులై 4, ప్రభాతవార్త – వైద్యం :** విప్లవ యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. గురువారం తెలు గుదేశం పార్టీ ఎంపిలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఇతర సీనియర్ నాయకులతో కలిసి ఢిల్లీలో అల్లూరి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు చాటారు. అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని సీతారామరాజు పోరాటాన్ని సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ సమతుల్యంకోసం కృషిచేద్దాం



**జలదంకి, జులై4 , ప్రభాతవార్త:** పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన ధరిత్రి,పర్యావరణ సమతుల్యంకోసం అందరు కృషిచేయాలని బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాద్‌రెడ్డి పిలుపు నిచ్చారు. పర్యా వరణాన్ని కాపాడాలనే ఉన్నత లక్ష్యంతో ప్రధాని నరేద్రమోది ఇచ్చినపిలుపుమేరకు పర్యావరణ పరిరక్షణకోసం ప్రారంబించిన అమ్మ పేరుతో ఓమొక్క కార్యక్రమంలో భాగంగ గురువారం శ్రీనాద్‌రెడ్డి ఆద్వర్యంలోపార్టీ శ్రేణులు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.స్థానిక పెద్దచెరువు సమీపాన వేంచేసివున్న పోలేరమ్మతల్లి గుడి ప్రాంగణంలో పలు రకాలమొక్కలు నాటారు.ఈసందర్భంగ శ్రీనాద్‌రెడ్డి మాట్లాడుతు ప్రకృతిని ప్రేమించడం,ప్రకృతితో కలసి జీవించడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగ యువత ఇందులో భాగస్వాములు కావాల్సి వుందన్నారు.మన పూర్వికులు అందించిన స్వశ్చమైన గాలి,నీరు నేలను యధావిదిగా ముందు తరాలకు అందించడం తమ భాధ్యతగ ప్రతి ఒక్కరు గుర్తించాల్సివుందన్నారు.అపుడే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముడి కిషోర్‌రెడ్డి,యువమోర్చా ఉపాధ్యక్షుడు కమతం బాలకోటయ్యయాదవ్,యువమోర్చా మండల నేతలు ఆతిన చైతన్య యాదవ్,శనివరపు ప్రవీణ్ కుమార్,భీమవరపు మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కిలారి కుటుంబ సభ్యులకకు రవిచంద్ర పరామర్శ



**నెల్లూరు, జులై 4, ప్రభాతవార్త – వైద్యం :** అస్వస్థత గురై ఇటీవల పరమపదించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు , మాజీ గ్రంథాలయ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు నివాసానికి గురువారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ చేరుకుని వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం కిలారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కిలారితో తమకున్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ పరామర్శలో ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, జన్ని రమణయ్య, తదితరులు ఉన్నారు.

## సిద్దవరం పాఠశాలలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



**రాపూరు,జూలై 4 ప్రభాతవార్త :** రాపూరు మండలంలోని సిద్దవరం మెయిన్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో గురువారం శ్రీ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు సయ్యద్ షకీలా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అల్లూరి సీతారామరాజు చిత్రపాఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అల్లూరిసీతారామరాజు స్వతంత్ర పోరాటంలో బ్రిటీషు వారితో చేసిన వీర పోరాటాలను వివరించారు. స్వతంత్రం కోసంబ్రిటీషు వారితో ఎదురోడ్డి పోరాడిన సీతారామరాజును 1924 మే 7వ తేది బ్రిటీషు వారు ఆయనను చంపారని తెలిపారు.అప్పటికి ఆయన వయస్సు కేవలం 26 సంవత్సరాలు అని తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులుషపి ఆధ్వర్యంలో విద్యార్ధులకు చాక్‌లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ మన్నూర్ గౌస్ భాషా, విద్యార్ధులు వున్నారు.

## వలస బుగ్గేశ్వరాలయంలో ఘనంగా మాస శివరాత్రి పూజలు



**అకిలివలస(రాపూరు),జూలై04ప్రభాతవార్త :** మండలంలోని అకిలివలస గ్రామ సమీపంలోని బుగ్గేశ్వరాలయంలో గురువారం మాస శివరాత్రి పూజలుఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం బుగ్గేశ్వర స్వామి వారికి పాలు,పెరుగు,నెయ్యి,పంచదార,తేనే వంటి పంచామృతాలతో పాటు పలు రకాలైన పండ్ల రసాలు,సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా అభిషేకాలునిర్వహించి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆలయం వద్ద ప్రత్యేక హోమాలు నిర్వహించి,పూర్ణాహుతిసమర్పించారు. అకిలివలస గ్రామానికి చెందిన మందాటి చంద్రమోహన్ ఈ కార్యక్రమానికి ఉభయకర్తగా వ్యవహరించగా గ్రామ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి,మండల సోసైటీ మాజీ ఆధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి,తెలుగుదశం పార్టీ మండల నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి,మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, కూకాటీ పెంచలయ్య,ఫఠాన్‌ఖాన్ భాషా, ఆందెన శంకర నారాయణ రెడ్డి, దందోలు హరికృష్ణా రెడ్డి, మదిరా యల్లయ్య,పెద్ద ఎత్తున భక్తులుపాల్గోన్నారు.

## టిడిపి ప్రభుత్వానికి జగన్ హెచ్చరిక



**నెల్లూరు రూరల్, జులై 4, ప్రభాతవార్త :** ఎన్నికల అనంతరం మొదటిసారి నెల్లూరుకి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా సెంట్రల్ జైల్లో ఉన్న మాచార్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించేందుకు వచ్చిన మాజీ సిఎం జగన్ పరామర్శించిన అనంతరం సెంట్రల్ జైలు ఎదురుగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం రావణ కాష్ఠగా మారిందని ఇది ఇలాగే కొనసాగితే యాక్షన్‌కి రియాక్షన్ తప్పదని తెలుగుదేశం ప్రభుత్వానికి హెచ్చరించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత నుండి తెలుగుదేశం నాయకులు విధ్వంశాలకు పాల్పడుతున్నారని రాష్ట్రంలో ఎప్పుడూ లేనంత విధంగా దౌర్జన్యాలు, అవతల పార్టీ వారిపై దాడులు, చూస్తూ దాడి చేసిన వారే తిరిగి దాడి చేయించుకున్న వారిపై కేసులు పెట్టించడం ఎక్కువైపోయాయని తెలిపారు. ఇంత దారుణమైన పరిస్థితి ఎప్పుడు ఏ ప్రభుత్వంలోనూ లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రక్తం కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వానికి ఇలాంటి సంస్కృతి సరికాదని హితవు పలికారు. ప్రజలు మేము మేలు చేయలేదని మమ్మల్ని ఓడించలేదని తెలుగుదేశం పార్టీ మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు మోసపోయారని ఆయన అన్నారు. ఇలాంటి వాతావరణం రాష్ట్రానికి మంచిది కాదని ఇకనైనా మారాలని వారికి హెచ్చరించారు. ఇప్పటికే మీరు చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలు గమనిస్తున్నారని మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజా ఆగ్రహానికి తెలుగుదేశం ప్రభుత్వం గురికాక తప్పదని తప్పదు అన్నారు. ఈ పర్యటనలో జిల్లా పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా వైఎస్ఆర్‌సి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యంపీడీఓ కార్యలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**రాపూరు,జూలై04ప్రభాతవార్త :** రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యలయంలో గురువారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అల్లూరి సీతారామరాజు చిత్రపతానికిపూలమాల వేసి నాయకులు,అధికారులు నివాళులర్పించారు. చిన్న వయస్సులోనే స్వాతంత్రం కోసం బ్రిటీషు వారికిఎదురు తిరిగి స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు అర్పించిన సీతారామరాజు సేవలను ఈ సందర్బంగా కోనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టి మండల నాయకులు నల్లవడ్ల వెంకట రమణా రెడ్డి,మూరంరెడ్డి మధుసూదన్‌రెడ్డి,కూకాటి పెంచలయ్య,ఫఠాన్ ఖాన్ బాషా, అందెన శంకర నారాయణ రెడ్డి,పరంధామి రెడ్డి, ఇరిగేషన్ ఎఇ సర్ధార్, యంపీడీఓ కార్యాలయం సూపరిడెంట్ శివ బాస్కర రావు, సినియర్ సహాయకుడు పిల్లకదుపు చంద్రశేఖర్,పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసులు,చెంచయ్య, సిబ్బంది రాధాకృష్ణ,కిషోర్,భాషా,శ్యామలా తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి, గవర్నర్‌గా కొణిజేటి సేవలు చిరస్మరణీయం



**కావలి, జులై 4 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌గా కొణిజేటి రోశయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని కావలి ఆర్యవైశ్య మండల నూతన అధ్యక్షుడుగా ఎంపికైన తటవర్తి రమేష్ తెలిపారు. కావలి పట్టణ పొట్టి శ్రీరాములు సెంటర్‌లో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ కొణిజేటి రోశయ్య 91వ జయంతి వేడుకలు తటవర్తి నాయకత్వంలో గురువారం ఘనంగా జరిగాయి. కొణిజేటి చిత్రపటానికి ఆర్యవైశ్య సోదరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తటవర్తి మాట్లాడారు. శ్రీ వాసవీ మాత ముద్దుబిడ్డగా, ఆర్యవైశ్య దిగ్గజంగా ఆయన అలరారన్నారు. రాజకీయాలలో ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకు దక్కిందన్నారు. అవినీతి ఎరుగని రాజకీయ నేతగా ఆయన పేరు గడించారన్నారు. వామ్ మహిళా విభాగం సభ్యులు, ఆర్యవైశ్య నేతలు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

## చినకొండయ్య కుటుంబానికి అండగా నిలుస్తా



**బిట్రగుంట, జులై 4 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం ముసునూరు వద్ద ఇటీవల ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు బస్సుకు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బస్సు క్లీనర్ దేవరాల చినకొండయ్య కుటుంబానికి తాను అండగా నిలుస్తానని ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు కరస్పాండెంట్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు యాదవపాళెంలో గురువారం దేవరాల చినకొండయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చినకొండయ్య ఎంతో నిబద్ధతతో తమ విద్యాసంస్థలలో పనిచేశారని దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ ప్రమాద సంఘటన తనను కలిచివేసిందని తెలిపారు. చినకొండయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా వుంటామన్నారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ చిన్నారులంతా కోలుకున్నారని వారు పూర్తి స్థాయిలో కోలుకున్నేంత వరకు మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. చిన్నారుల కుటుంబాల్ని కూడా పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించామన్నారు. ఆయన వెంట మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్, పార్టీ సీనియర్ నేత తుమ్మల రమణయ్యనాయుడు, తదితరులు వున్నారు.

## స్వాతంత్రోద్యమంలో అశువులు బాసిన అల్లూరి సీతారామరాజు



**నెల్లూరు టౌన్ జులై 4, ప్రభాతవార్త :** భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటీష్ వలస పాలకులతో అలుపెరగని పోరాటం చేసి చివరకు అశువులు బాశారని వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి వారి కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న మంద శ్యాంసన్ పేర్కొన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను డీబీసీడబ్ల్యూఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్యాంసన్ మాట్లాడుతూ అల్లూరి గొప్ప మన్యం వీరుడు అని, ఆయన దేశానికి చేసిన సేవలను వివరించారు. అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పాండ్రంగి గ్రామంలో జన్మించారని అన్నారు. బ్రిటీష్ పాలకులు ప్రజలతో పాటు, ప్రధానంగా మన్యం గూడెం ప్రజలపై చేస్తున్న అఘాయిత్యాలనుసహించలేక సాయుధ పోరాటంతో బ్రిటీష్ వారిని ఎదుర్కొన్న గొప్ప వీరుడు అని అన్నారు. బ్రిటీష్ వలస పాలకులతో పోరాటం చేస్తూ అల్లూరి 1924మే 7న వీరమరణం పొందారని పేర్కొన్నారు. 2022 సంవత్సరం ఏప్రిల్ 13న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిల్లాల పునర్వ్యభజన విస్తరణలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కొంత భాగం విశాఖపట్నం జిల్లాలోని మరికొంత భాగం కలుపుకొని శ్రీ ఆల్లూరి సీతారామరాజు జిల్లాగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంసెలవుపై ఉన్న డీబీసీడబ్ల్యూఓ వై.వెంకయ్య సూచన మేరకు నిర్వహించగా, కార్యాలయ సిబ్బంది పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## జనసేన రాష్ట్రనేతలను సత్కరించిన నూనె



**నెల్లూరు,జులై4 ప్రభాతవార్త–విద్య :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కొణిదల నాగబాబు, ఎమ్మెల్సీ హరిప్రసాద్‌లను గురువారం మంగళగిరిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జిల్లా నాయకులు నూనె మల్లిఖార్జున యాదవ్ మార్యదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నూనె ఇరువురు రాష్ట్ర నేతలకు పుష్పగుచ్చాలు అందించి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్‌తోనే రాష్ట్రబవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ జనసేన నేతలు , కార్యకర్తలు పార్టీ పటిష్టతకు, రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి చేయ్యాలని తమ అధినేత అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్ర ముక్యమంత్రి చంద్రబాబుతో సమన్వయం చేసుకుంటూ పవన్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. జనసేన పార్టీ అధికారంలోకి రావటానికి కృషిచేసిన ప్రతి నాయకునుకి, కార్యకర్తలకు నాగబాబు దన్యవాలు తెలియజేటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో జిల్లాల వారీగా తమ అధినేత పర్యటించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏటూరి రవికుమార్, కృష్ణారెడ్డి, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు



**కోవూరు, జులై 4 ప్రభాతవార్త :** విప్లవ యోధుడు, మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి గురువారం ఆయన జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో శ్రీరామాంజనేయులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం ప్రజల్లో చైతన్యం కల్పించి స్వతంత్ర పోరాటం జరిగిన మొదటి యువ నాయకుడు సీతారామరాజు అని అన్నారు. సాతారామరాజు ఆశయాలను విద్యాలయాల్లో ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. యువతలో స్ఫూర్తి నింపిన చైతన్య మూర్తి అల్లూరి ఆశయాలు నేటికి ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, సీనియర్ అసిస్టెంట్ ముజీబ్, ఏపీవో సుబ్బారావు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## గ్రామ పంచాయతీలో నీటి పరీక్షా దృశ్యం



**చెర్లోపాలెం(కోవూరు,) జులై 4 ప్రభాతవార్త :** కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామంలో గురువారం సంబంధిత పంచాయతీ కార్యదర్శి సూచనల మేరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ తులసీరామ్ పలు బోర్లకు సంబంధించిన మంచినీటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని పలు ప్రాంతాల్లో అతిసార కేసులు నమోదవుతున్న నేపథ్యంలో తాగునీటి బోర్లలో నీటిని పరిశీలిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామస్తులు మంచినీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు.

## నేడు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌చే స్టూడెంట్ కిట్స్ పంపిణీ

**పొదలకూరు, జులై 4, ప్రభాతవార్త :** పొదలకూరులోని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా పొదలకూరు మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంకు మండల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## దొడ్ల కోదండరామిరెడ్డి దాతృత్వంలో విద్యార్ధికి బుక్స్




**బుచ్చి జులై 4 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో దొడ్ల కోదండరామిరెడ్డి నాలుగో తరగతి చదువుతున్న గంజం అనీష్ తేజా, గంజం అక్షయ, యుకెజి విద్యార్దులకు ఈ సంవత్సరానికి సంబందించిన వర్క్‌బుక్స్ మొత్తం 5 వేల రూపాయాలు విలువ కలిగినవి అందజేశారు. ఈ సందర్భంగా కోదండరామిరెడ్డి మాట్లాడుతు మంచి విద్యార్దులకు భగవంతుడు ఎప్పుడు ప్రోత్సహంగా ఉంటారని అలాగే ఈ విద్యార్ది బాగా చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు దొడ్ల కోదండరామిరెడ్డి దాతృత్వానికి నిర్వచనమని అన్నారు. ఒకవైపు పేద ప్రజలకోసం ప్రభుత్వ వైద్యశాలలో అనేక వైద్య పరికరాలు తీసిఇవ్వడం , పేద విద్యార్దులను ప్రోత్సహిస్తు విద్యాసామాగ్రి తీసి ఇవ్వడం వంటివి చేయడం అభినందనీయమని అన్నారు. ప్రిన్సిఫల్ సురేఖ, అమీర్, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు



**నెల్లూరు, జులై 4, ప్రభాతవార్త – వైద్యం :** స్వామి వివేకానంద 120వ వర్ధంతి సందర్భంగా నగరంలోని ములుమూడి బస్టాండ్ సెంటర్‌లో వివేకానందుని విగ్రహానికి బిజేపి నేత మిడతల రమేష్ పూలమాలవేసి నివాళులు ఘనంగా వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడు కర్మయోగి అని భారతీయ జీవన విధానాన్ని ఒక్క మాటలో యావత్ ప్రపంచానికి తెలియజేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. 1893లో చికాగోలో జరిగిన సర్వ మత సమ్మేళన జాతరలో భారత దేశ ప్రతినిధిగా పాల్గొన్న వివేకానందుడు ప్రపంచంలోని నా సోదరి పోదరులారా అని పేర్కొనడంతో యావత్ ప్రపంచ ప్రతినిదులు ఆయన ప్రసంగానకి ముద్దులు అయిపోయారు. ఆ ఒక్క మాటతో భారతీయ జీవన విధానాన్ని ప్రపంచానికి తెలియజేశారన్నారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసిన కారణజన్ముడు అని తెలిపారు. వివేకానందుడు తెలిపిన విధంగా మందిలో ఒకరుగా కాకుండా వందలో ఒకరిగా జీవించాలని రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు నరసింహులు నాయుడు, ముక్కు రాధాకృష్ణ, ఆదినారాయణ, పెంద్యాల భాస్కర్, వెంకటేష్ అలిమెలి శ్రీను, మారం మెంటా రామ మోహన్, నవీన్, ముని సురేష్, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి




**బుచ్చి జులై 4 ప్రభాతవార్త :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు అల్లూరి సీతారామరాజు అనాటి బ్రటిష్ ప్రభుత్వాన్ని ఎదుర్కోని గిరిజనులను చైతన్య పరచి వారిలో దేశభక్తిని నింపి బ్రిటిష్ వారిపై పోరాడి నిలిచిన స్వాతంత్ర సమరయోధుడని అన్నారు. నేటి విద్యార్దులకు ఆయన ఆదర్శం అని కొనియాడారు. ఉన్నత చదువులు చదువుకొని తన జీవితాన్ని దేశం కోసం సమర్పించిన యోదుడు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ముందుగా సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిఫల్ సురేఖ, అమీర్, కుమార్, గిరిజ, అనిత, విజయలక్ష్మి, వెంకట లక్ష్మి పాల్గోన్నారు.

## పింఛన్ వ్యస్థను తీసుకోని వచ్చింది తెలుగు దేశం పార్టీ



**వెంకటాచలం జులై 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పింఛన్ వ్యవస్దను తీసుకోని వచ్చింది తెలుగు దేశం పార్టీని ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదవాడికి పింఛన్ వ్యవస్దను ఏర్పాటు చేశామని వెంకటాచలం మండల టిడిపి మండల అధ్యక్షులు రాజా యాదవ్ తెలిపారు. వెంకటాచలంలో టిడిపి పార్టీ కార్యలయంలో విలేకర్ల సమావేశము ఏర్పాటు చేసి మాట్లడారు. 2014లో 250 రూ, ఉన్న పింఛన్‌ను 1000 రూ, పెంచడం జరిగిందన్నారు. ఐదు ఏళ్ల వైసిపి హయంలో దోచుకోవడం, అవనీతి అక్రమాలు తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. సర్వేపల్లి నియోజక వర్గంలో ఎన్నడులేని విదంగా అవనీతి అక్రమాలకు తెరలేపారన్నారు. ఇప్పుడు ప్రజలు మీ మాటలు నమ్మే స్దితిలో లేరన్నారు. మా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా అర్హత కల్గిన ప్రతి పేదవాడికి పింఛన్ అందే విదంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

## ఇనమడుగులో పెట్రోల్ బంక్ స్థలం పరిశీలన



**ఇనమడుగు( కోవూరు,) జులై 4 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో పడుగుపాడు సహకార సొసైటీకి సంబంధించిన స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు పరిశీలన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ మేరకు గురువారం ఈ ప్రాంతాన్ని కావలి డీఆర్ కె. ఎల మందరావు, డీఎల్‌సీవో కె. సుభాషిణిలు నిశిత పరిశీలనలు చేపట్టారు. ఇంత విస్తీర్ణం గల ఈ స్థలం లో పెట్రోల్ బంక్‌తో పాటు షాపింగ్ కాంప్లెక్స్ కూడా చేపడితే సొసైటీకి మరింత ఆదాయ వనరులు చేకూరుతాయని కావలి డీఆర్ పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో ఉన్న రబ్బిష్‌ను తొలగించేందుకు అవసరమైన నిధులు కూడా తాను మంజూరు చేస్తానని ఈ సందర్భంగా సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డికి తెలియజేశారు. సాధ్యమైనంత త్వరలో ఈ ప్రాంతంలో నిర్మాణ పనులు చేపట్టేందుకు తగు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## వైభవంగా పూలంగి సేవ



**కోవూరు, జులై 4 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో ప్రాత:కాలమునే అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ అన్నదాన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా షేక్ బాబు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## ఉలవపాడులో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం



**ఉలవపాడు, జులై 4, ప్రభాతవార్త :** ఉలవపాడు మండల కేంద్రంలో అనేక ప్రాంతాలలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మరియు విద్యుత్ తీగల పైన చెట్లు కొమ్మలు పెరిగిపోయి విద్యుత్ వైర్లపైకి, ట్రాన్స్‌ఫార్మర్ల పైకి ఎగబాకాయి. అందువలన ఉరుములు, మెరుపులు వర్షాలు వచ్చినప్పుడు విదునయత్ వైర్లు ట్రాన్స్‌ఫార్మర్ల వైర్లు చెట్ల కొమ్మలకు రాసుకుని నిప్పులు చెలరేగుతున్నాయి. ఒక్కో సారి ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. వాటిని గమనంలోకి తీసుకుని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్లు వైర్లకి ఎగబాకిన చెట్ల కొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. కాని ఉలవపాడు విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వెరసి అనేక ప్రాంతాలలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్లపైన ఎగబాకిన చెట్ల కొమ్మలను తొలగించలేదు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వీడి విద్యుత్ వైర్లపై ఎగబాకిన చెట్ల కొమ్మలను తొలగించాలని ఉలవపాడు మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## అల్లూరు సీతారామరాజు ప్రజలకు స్ఫూర్తిదాయకం



**కావలి రూరల్,జులై 4 ప్రభాతవార్త :** మన్యం వీరుడు, విప్లవ జ్యోతి, స్వాతంత్ర సమరయోధుడు అల్లూరు సీతారామరాజు ప్రజలకు స్ఫూర్తిదాయకమని లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. కావలి ముసునూరు ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో అల్లూరు సీతారామరాజు 127వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతూ బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడన్నారు. బ్రిటీష్ పాలకుల తుపాకి గుండ్లకు గురై అల్లూరు సీతారామరాజు అమరుడయ్యాడని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ అల్లూరు సీతారామరాజు గోదావరి జిల్లాలో జన్మించి పీడిత ప్రజల పక్షాన పోరాడి బ్రిటీష్ పాలకుల చేతిలో అశువులు బాశారని తెలిపారు. విద్యార్థులు దేశభక్తితో వుంటూ క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ పనులు పరిశీలించిన కేంద్ర కమిటీ



**కలిగిరి, జూలై04, ప్రభాతవార్త :** జలజీవన్ మిషన్ కేంద్ర బృందం గురువారం కలిగిరి మండలంలో పర్యటించింది. మండలంలోని శిద్దనకొండూరులోపాంపాండ్లను,కలిగిరిలో ఫైబర్ చెక్‌డ్యాముల్లోపూడిక తీతపనులు, మండలంలోని నాగసముద్రంలో రూఫ్ వాటర్, చెక్‌డ్యాములు, నిమ్మ తోటలు, డ్రాగన్‌ఫ్రూట్ తోటలను పరిశీంచారు. ఈ సందర్భంగా బూగర్భ జలాలను పెంపొందించడం, వర్షపు నీటిని వడిసి పట్టడం చేయాలన్నారు. ఉపాదిహామీ పనులద్వారాప్రజాపయోగ పనులు చేయాలన్నారు. నెల్లూరు జిల్లాలో ఈపనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామీణాభివృద్ధి, ఉపాదికూలీలద్వారా ఉపయోగపడే పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జలజీవన్ మిషన్ కేంద్రజలశక్తి జాయంట్‌సెక్రటరీ సచీంద్రకుమార్,, జిల్లా డ్వామా పిడిశ్రీనివాసులు, ఎపిడి గాయిత్రి కలిగిరి మండల యంపిడిఓ రంగసుబ్బరాయుడు, ఎపిఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ గణన పారదర్శకంగా చేపట్టాలి



**కోవూరు, జులై 4 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ఎంపిక చేసిన రెండు గ్రామాల్లో 2021–22 వ్యవసాయ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ గణనను ఆయా గ్రామాల్లోని గ్రామ రెవెన్యూ అధికారులు సపారదర్శకంగా చేపట్టాలని తహసీల్దార్ విజయశ్రీ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఈ వ్యవసాయ గణనకు సంబంధించి మండలంలోని అన్ని గ్రామాల గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గణాంకాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ 2021–22 వ్యవసాయ ఆర్థిక సంవత్సరంలో ఎంపిక చేసిన రెండు గ్రామాల్లో రైతులు ఏయే సర్వే నెంబర్‌లో ఏయే పంటలు వేశారు.. అనే విషయాలను ఈవ్యవసాయ గణనలో స్పష్టంగా పేర్కొనాలని తెలియజేశారు. అదేవిధంగా ఒకవేళ రైతులు ఆ సంవత్సరంలో పంటలు వేయకపోతే ఏ కారణాల చేత వేయలేదో అనే వివరాలు కూడా గణనలో పొందు పరచాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారులకు వ్యవసాయ గణనలో చేపట్టాల్సిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు



**కోవూరు, జులై 4 ప్రభాతవార్త :** ɿహనీయుడు మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గురువారం ఆ మహనీయుని చిత్రపటానికి స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ కార్యాలయంలో డీఈ లీలాప్రకాష్ పూలమాల వేసి నివాళులర్పించారు. మన్నెం ప్రజల హక్కుల కోసం పోరాటి 27 ఏళ్ల చిన్న వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన ధీరుడు ఆ మహనీయుడే అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆ మహావీరుడికి మనస్సుమాంజలులు అర్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ జగదీష్, రమేష్, తదితరులు ఉన్నారు.

## దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్ ఉలవపాడులో విజయవంతం



**ఉలవపాడు, జులై 4, ప్రభాతవార్త :** దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయి దేశానికి డాక్లర్లను అందించే నీట్ పరీక్ష పేపరు అమ్మకం కొనగోలు జరగడం దుర్మార్గమైన విషయం అని, ఇవ్వన్నీ బీజేపీ పాలిత ప్రాంతాల్లోనే జరిగాయి. దీనిపై దేశ ప్రధాని కనీసం స్పందించకపోవడం సరైంది కాదని ఉలవపాడు పట్టణం కార్యదర్శి ఎస్ఫ్రై అజయ్ అన్నారు. దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా గురువారం ఉలవపాడులో బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలో అవకతవకలు జరిగితే సహించేది లేదంటూ జరిగిన ఈ బంద్‌లో పాల్గొన్న విద్యార్థులకు, సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమంత్, ఆకాష్, చందు, శివ, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం,డిప్యూటి సిఎం చిత్రపటాలు ఏర్పాటు



**బుచ్చి జులై 4 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని సమావేశ మందిరంలో, కమీషనర్ ఆఫీస్‌లో కమీషనర్ రమణబాబు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాను సారం రెండు చోట్ల సిఎం,డిప్యూటి సిఎం చిత్రపటాలు చేయడం జరిగిందని తెలిపారు.

## నారాయణనాయుడు దాతృత్వంలో రోడ్డుకి మరమ్మత్తులు



**సంగం జులై 4 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ మజరా పడమటి అరవపాళెం గ్రామానికి సదరన్ చానల్ కాలువ గట్టుపైన వచ్చే రోడ్డు దెబ్బతినడం జరిగింది.ఈ విషయంపై స్పందించిన తెలుగుదేశం నాయకులు కంచర్ల నారాయణనాయుడు జెసిబి తెప్పించి రోడ్డుకి తన సొంత నిధులతో మరమ్మత్తులు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పడమటి అరవపాళెంకి కాలువ గట్టున రావాలంటే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రావాలసివుంది.రెండు రోజుల క్రితం చిన్నపిల్లల్ని తీసుకొని వస్తున్న బస్సు ప్రమాదవశాత్తు కాలువలో పడిపోవల్సిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం తాత్కాలికంగా రోడ్డు రిపేరు చేయించినట్లు తెలిపారు. ఈ విషయం దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తాత్కాలిక మరమ్మత్తులు చేసినందుకు అక్కడి ప్రజలు నారాయణనాయుడ్ని అభినందించారు.

## వైసిపి కార్యకర్తలకు అండగా నిలుస్తా



**బిట్రగుంట, జులై 4 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచి వారి యోగక్షేమాలను తన బాధ్యతగా తీసుకుంటానని మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బోగోలులోని వైసిపి నేత సూరపనేని శ్రీనివాసులు మనవరాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. చిన్న వయసులో అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన వెంట మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు యాదవ్ తదితర నాయకులు వున్నారు.

## బిట్రగుంట రైల్వే అభివృద్ధికి మీ వంతు సహకారం అందించండి




**బిట్రగుంట, జులై 4 ప్రభాతవార్త :** బిట్రగుంట రైల్వే అభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని గురువారం రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు న్యూఢిల్లీలోని ఎన్ఎఫ్ఐఆర్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్యకు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ఎన్ఎఫ్ఐఆర్ కార్యాలయంలో రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు చల్లా నరహరి, జె.నాగరాజు, మండల బిజెపి అధ్యక్షుడు నూకసాని శ్రీనివాస యాదవ్‌లు ఆయనకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌ని బిట్రగుంటలో నిలుపుదల చేయాలని, బిట్రగుంటలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ని పునరుద్దరించాలని, ఇక్కడ నిరూపయోగంగా వున్న కోట్లాది రూపాయలు విలువ చేసే రైల్వే భూములలో రైల్వే పరంగా ఏదైనా యూనిట్లు ప్రారంభించాలని వారు కోరారు. బోగోలులోని ఎల్‌సి గేటు 144 వద్ద మంజూరు కాబడిన ఫ్లైవోవర్ బ్రిడ్జి, ఎల్‌సి గేటు 143 వద్ద మంజూరైన అండర్ పాస్ బ్రిడ్జిని తక్షణమే పనులు ప్రారంభించేలా అధికారులపై వత్తిడి తేవాలని తద్వారా ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. వినతి పత్రంలో పేర్కొన్న అంశాలలో అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో ఆయన మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.

## బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు, జూలై 4, ప్రభాతవార్త – వైద్యం :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాటకి కట్టుబడి ఉండే వ్యక్తి చంద్రబాబు నాయుడని, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో దివ్యాంగులకు పెన్షన్ మొత్తాన్ని పెంచి అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న మరో ఎమ్మెల్యే కార్యాలయంలో దివ్యంగులతో కలిసి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులతో కలసి ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనటం నాకు చాలా సంతోషంగా ఉందన్నాడు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో పూర్తిగా గాడి తప్పిన ఆంధ్ర రాష్ట్రాన్ని నేడు అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గాడిలో పెడుతున్నాడని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శిలు దొడ్డపనేని రాజా నాయుడు, జెన్ని రమణయ్య, కార్పొరేటర్ చేజర్ల మహేష్, క్లస్టర్ ఇంచార్జి జలదంకి సుధాకర్, టిడిపి నాయకులు హజరత్ నాయుడు, మల్లేబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, టిఎస్ శ్రీనాథ్, సాజిత్, గుంజి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ పర్సన్ ఇన్‌చార్జిగా సుబ్రహ్మణ్యం



**కోవూరు, జూలై 4 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ పర్సన్ ఇన్‌చార్జిగా కె. సుబ్రహ్మణ్యం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఉన్న పాలకవర్గం రద్దు కావడంతో సుబ్రహ్మణ్యం పర్సన్ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉద్యోగులు ఉన్నారు

# 1.40 కోట్ల నిధులు బూడిదలో పోసిన పన్నీరేనా..

## మార్కెటింగ్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం



**కోవూరు, జూలై 4 ప్రభాతవార్త :** నాబార్డ్ ఆర్థిక సహకారంతో మార్కెటింగ్ శాఖ డీఈ పర్యవేక్షణలో కోవూరు మండలంలోని పాటూరు, పోతిరెడ్డిపాలెం, వేగూరు, చెర్లోపాలెం గ్రామాల్లో 1.40 కోట్ల నాబార్డ్ నిధులతో చేపట్టిన సహకార సొసైటీ గోదాము నిర్మాణ పనులను గురువారం కావలి డీఆర్ కె. ఎలమందరావు, డీఎల్‌సీవో కె. సుభాషిణిలు ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిశిత పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానంగా నాబార్డు సహకారంతో నిర్మాణం చేపట్టిన ఈ గోదాములు ఆశించిన మేర నాణ్యతా ప్రమాణాలు లేవని, పరిశీలనలో గుర్తించారు. ముఖ్యంగా ఈ గోదాము నిర్మాణం చేసే సమయంలో ఆశించిన మేర నీటితో కూరింగ్ చేసిన దాఖలాలు కూడా లేవని వీరి పరిశీనలో వెల్లడైంది. ముఖ్యంగా ఈ నిర్మాణ పనులను ప్రియ కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో చేపట్టారు. దాదాపు 1.40 కోట్ల వ్యయంతో ఈ గోదాము నిర్మాణం జరుగుతున్నా సంబంధిత మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఆశించిన మేర పర్యవేక్షణ లేకపోవడంతో నాశిరకంగా నిర్మాణ పనులు జరిగాయని వీరు గుర్తించారు. ముఖ్యంగా చెర్లోపాలెం గ్రామంలో నిర్మించిన గోదాములకు కనీసం పాటించాల్సిన వివరాలు కానీ, నిర్మాణంలో తీసుకోవాల్సిన దాఖలాలు కానీ చేపట్టిన దాఖలాలు లేవు. నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత సొసైటీకి ఈ గోదాము హ్యాండోవర్ చేసిన పిమ్మట ఈ భవనానికి సంబంధించి అక్కడక్కడ పగుళ్ళు, ఒడ్లు ఆరబోసుకునే ప్లాట్‌ఫారం పూర్తిగా పగిలిపోయింది. కనీసం ఈ నిర్మాణం చేసే సమయంలో సొసైటీ పాలకవర్గానికి కానీ, సంబంధిత సొసైటీ అధికారులకు గానీ ఎవరికీ సమాచారం ఇవ్వకుండా బద్దలు బద్దలుగా పగిలిపోయిన ఒడ్లు ఆరబోసుకునే ప్లాట్ ఫారం సంబంధిత నిర్మాణం చేపట్టిన ప్రియ కన్‌స్ట్రక్షన్స్ వారు జేసీబీతో పూర్తిగా దానిని తీసివేశారు. ఈ మేరకు గురువారం మార్కెటింగ్ శాఖ ఎగ్జిక్యూటింగ్ ఇంజనీరు శేషగిరిరావు, ఇన్‌చార్జి డీఈ వినోద్‌లు కూడా ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు. లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి ఈ నిర్మాణ పనులకు సంబంధించి సంబంధిత నిర్మాణం చేసిన అధికారులు పర్యవేక్షణ అధికారులతో పలు విషయాలు ప్రశ్నించినా వారి దగ్గర నుంచి సరైన సమాధానం రాలేదు. కనీసం ఈ గోదాము నిర్మాణంలో పాటించాల్సిన పలు విషయాలు కూడా సంబంధిత నిర్మాణ చేపట్టిన కంపెనీ పట్టించుకున్న దాఖలాలు లేవని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ గోదాములు ఆశించిన మేర రైతులకు ఉపయోగపడుతున్న దాఖలాలు లేవని ఈ సందర్భంగా ఆయన భావించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తమకు అందజేయాలని సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి మార్కెటింగ్ అధికారులను కోరారు. ఇంత నాశిరకంగా నిర్మించిన ఈ గోదాములు ఎవరికి పనికివస్తాయని అధికారులను ప్రశ్నించారు. ఈ మొత్తం నివేదికను తయారు చేసి సొసైటీ ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని కావలి డీఆర్ కె. ఎలమందరావు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఇంతా మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్యామ్ సుందర్‌రెడ్డి,ఉన్నారు.

## ఘనంగా డాక్టర్ డిఆర్ జయంతి వేడుకలు



**కావలి రూరల్, జులై 4 ప్రభాతవార్త :** జవహర్ భారతి డిగ్రీ కళాశాల అధ్యాపక సంఘం ఆధ్వర్యంలో గురువారం విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి(డిఆర్) 96వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ భారతి కళాశాల ప్రాంగణంలోని డిఆర్ స్థూపానికి విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, దొడ్ల లక్ష్మి వినయ్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ డిఆర్ తన జీవితం విశ్వోదయ కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతూ డిఆర్ నిబద్ధతను, అంకితభావాన్ని గురించి తెలియజేశారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి మాట్లాడుతూ పేద ప్రజలు విద్యావంతులయ్యారంటే దానికి జవహర్ భారతి కళాశాలే కారణమని తెలిపారు. అనంతరం దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా కంటింజెంట్ స్టాఫ్‌కు వస్త్ర బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక సంఘం ట్రెజరర్ డాక్టర్ టి.విశాలక్షి, సెక్రటరీ డాక్టర్ డి.వెంకట్రావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని సత్కరించిన స్వచ్ఛంద సంస్థల బాధ్యులు



**కావలి రూరల్, జులై 4 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయనను గురువారం వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల బా ధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూలబొకె అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా షేక్ ఖాదర్‌బాషా మాట్లాడుతూ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవ డం చాలా సంతోషంగా వుందన్నారు. స్వచ్ఛంద సంస్థల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా వుంటాయని ఎమ్మెల్యే కావ్య చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనార్టీస్ అధ్యక్షులు మొగల్ సలీంబేగ్, రత్నమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రసాదరావు,విశ్రాంత ఉపతహశీల్దార్ మొగల్ సిరాజ్ బేగ్, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ దామా మధుసూదనరావు, లోక్‌సత్తా మాలకొండారెడ్డి, సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్‌బాబు, బ్రెంటు హెల్ప్ నందపాటి రమేష్, జాగో సంస్థ జమీర్, వి ఫౌండేషన్ వినయ్, విజయభారత్ ట్రస్ట్ కిరణ్‌కుమార్, వనజ తదితరులు పాల్గొన్నారు.

## జిజెరావుకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు




**ముత్తుకూరు, జులై 4, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీజెరావు కార్గో,లాజిస్టిక్స్ సెక్టార్‌లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచినందుకు 15వ సౌత్ ఈస్ట్ కార్గో,లాజిస్టిక్స్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ 2024అవార్డును గురువారం చెన్నైలో అందుకున్నారు.ఎగ్జిమ్ ఇండియా షిప్పింగ్ టైమ్స్ చెన్నైలో కార్గో, లాజిస్టిక్స్‌పై సౌత్‌ఈస్ట్ సీఈఓ కాంక్లేవ్ అండ్ అవార్డ్స్ 15ని ఎడిషన్ నిర్వ హించింది.పరిశ్రమనిపుణులు,అలో చనా నాయకులు,విధాన నిర్ణేతలు,ని యంత్రకాలు,అలాగే షిప్పర్లు సరకుదారులు ఈ ప్రాంతానికి విలుపల ప్రభావితం చేసే సమయోచిత సమస్యలపై చర్చించడానికి,విలువైన కనెక్షన్లు నెట్‌వర్కును రూపొందించడానికి సమావేశానికి హాజరైయ్యారు.సీ పోర్ట్స్ ఆపరేషన్ అండ్ ఓవరాల్ మేనేజ్‌మెంట్‌లో 40ఏళ్లకు పైగా కెరీర్‌ను కలిగి ఉన్న పోర్టులో అనుభవజ్ఞుడు,జిజేరావు పోర్టు ఇన్‌ఫ్రాస్టక్చర్‌ను మెరుగుపరచడంలో సామర్థ్యాలను పెంచడంలో,భారతదేశంలో కొత్త ఓడరేవు స్థానాలను పొందడంలొ జిజెరావు కీలకపాత్ర పోషించారు.ఆదాని పోర్టులో చేరడానికి ముందు జిజెరావు ప్రభుత్వ రంగ పోర్టులలో పారాదీప్ పోర్టు ట్రస్ట్,టుటికోరిన్ పోర్టు ట్రస్ట్‌చైర్మన్ వంటి వివిధ ఉన్నత స్థానాల్లో పనిచేశారు.చెన్నై పోర్టు ట్రస్ట్‌కు డిప్యూటీ చైర్మన్‌గా న్యూ మంగళూరు పోర్టు ట్రస్ట్‌కు డిప్యూటీ చైర్మన్‌గా కూడా పనిచేశారు.జిజెరావుకు అవార్డు లభించడం పట్ల పోర్ట్ ఉద్యోగులు,అధికారులు,అభినందించడంతోపాటు ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు.

## జిల్లాలో విద్యార్థి సంఘాలు నిర్వహించిన బంద్ విజయవంతం



నెల్లూరు,జులై4 ప్రభాతవార్త–విద్య జిల్లాలో వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బంద్ విజయవంతమైంది. జిల్లాలోపాటూ నగరంలో అన్నీ విద్యా సంస్థలు, పాఠశాలలు స్వచ్ఛందంగా సెలవులు ప్రకటించారు. ఈ సందర్భంగా నగరంలోని స్థానిక విఆర్‌సి సెంటర్‌లో విద్యార్థి సంఘాల నాయకులు ధార్నాందోళణ నిర్వహించిన, రాస్తా రోక్కో చేపట్టారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు ఏఐఎస్‌బి రాష్ట్ర అధ్యక్షులు వివిఎస్ చైతన్య, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మస్తాన్, షరీఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హర్ష, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సునీల్ లు మాట్లాడుతు నీట్ ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. దేవ:లో వైద్య విద్యకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, పేపర్ లీక్ గటనలతో ఫలితాలపై అనేక అనుమానాలు వస్తున్నాయన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టిఏ ఆధ్వర్యంలో నీట్ రాసేందుకు 24 లక్షలమంది ధరఖాస్తు చేసుకోగా వారిలో దేశవ్యాప్తంగా 67 ర్యాంకులు వచ్చాయని, మిగిలిన , టాప్‌స్కోర్ సాధించిన ఆరుగురు విద్యార్థులు హరియానాలోని ఒకే కేంద్రంలో పరీక్ష రాయటం జరిగిందన్నారు. దీనిపై ఎన్‌టిఏను వివరణ కోరితే విద్యార్థులకు ఆలస్యంగా పరీక్ష జరిగిన కారణంగా 1563 మందికి మార్కులు కలపటం జరిగిందని పొంతన లేని సమాదాలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జూన్ 14న విడుల కావాల్సిన ఫలితాలు నాలుగునే విడుదల అయ్యాయన్నారు. అదనపు మార్కుల కేటాయింపు పారదర్శకంగా జరగలేదని, గతంలో ఫలితాలు రాకముందు జవాబు కీ విడుదల చేశారని గుర్తుచేశారు. ఎన్‌టిఏ విడుదల చేసిన ఫలితాలపై తమకు అనుమాలనాలు ఉన్నాయని వెంటనే వాటిని నివృతి చేయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేంద్ర, శివమ్ వర్మ, ప్రతాప్, అక్షయ్, ఆకాష్, చరణ్, విష్ణు, ఆశీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలి



**వింజమూరు, జులై4, ప్రభాతవార్త :** సమాజంలోని ప్రతి ఒక్కరూ నీటిని సంరక్షిస్తూ ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసుకోవాలని జలశక్తి అభియాన్ కేంద్ర జాయింట్ సెక్రటరీ సచీంద్ర పట్నాయక్ పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన రూఫ్ వాటర్ ఆర్‌విస్టర్ స్ట్రక్చర్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న జలశక్తి అభియాన్‌ను పరిశీలించి నీటి పొదుపు వివరాలను తెలుసుకుంటామన్నారు. వాటర్‌షెడ్‌లు , చెరువులు, కుంటల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. భూ అభివృద్ధికి చేపట్టిన పనుల ద్వారా భూగర్భ జలాల స్థాయి పెంపుదలను పరిశీలించామన్నారు. నీటి వినియోగం ముఖ్యంగా మహిళామతల్లులపై ఆధారపడి ఉందన్నారు. నీటి వనరులను పొదుపుగా వాడితే వనరులను వృద్ధిచేసుకోవచ్చున్నారు. జలాలను అత్యంత విలువైన నిధిగా భావిస్తూ తనదనుగుణంగా నీటిని వినియోగించాలన్నారు. భవిష్యత్తును మనమే సుక్షితంగా ఉంచాలంటే ఈ భూమి మనది అనే అభిప్రాయం ఉండాలన్నారు. నీటి వినియోగంలో విజ్ఞతను పాటిస్తూ తెలివిగా నీటిని ఉపయోగించుకోవాలన్నారు. వర్షపు నీటి బొట్టును వడిసిపట్టి “క్యాచ్ దరేస్” ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళాలన్నారు. మొక్కల పెంపకం కూడా మనలో ఒక భాగమన్నారు. అందరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈకార్యక్రమంలో జలశక్తి టెక్నికల్ కమిటీ మెంబర్లు లోకేష్, లక్ష్మీనారాయణ, డ్వామా ఇన్‌చార్జ్ పిడి శ్రీనివాసరావ్, అడిషనల్ పిడి విజయలక్ష్మి, ఉదయగిరి ఎపిడి ఆర్.గాయత్రీదేవి, కోవూరు ఎపిడి మృధుల, నెల్లూరు ఎపిడి శంకర్, ఎంపిడిఓ రాజేష బాబు, ఎపిఓ సుభాని, క్లస్టర్ టిఎ చెన్నయ్య, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిరహిత నాయకుడుగా పాలన అందిస్తా !



కావలి, జులై 4 ప్రభాతవార్త అవినీతిరహిత నాయకుడుగా నడుస్తానని, మంచి ప్రజాపాలన అందిస్తానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) తెలిపారు. వంగవీటి రంగా విగ్రహం సాక్షిగా తాను చెబుతున్నానని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. కావలి పట్టణ డిఎస్పీ కార్యాలయం ఎదురుగా ట్రంకురోడ్డులో ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్‌రంగా విగ్రహం వద్ద గురువారం 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగా వీరాభిమాని దేవరకొండ శ్రీనివాసులు నాయకత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన నేత వంగవీటి మోహన్‌రంగా అని కొనియాడారు. నాయకుడుకి కీర్తి, డబ్బు, పదవులతో రాదని పేదలను అక్కున చేర్చుకుంటే వస్తుందని తెలియజేసిన మహోన్నతుడు మోహన్‌రంగా అన్నారు. పేదల కోసం నిరంతరం పరితపించిన రంగా పేదల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన ఆశయాల సాధనలో కాపు నాయకులు, టిడిపి నాయకులు పనిచేయాలన్నారు. అతి తక్కువ సమయంలోనే విగ్రహ కమిటీ సభ్యులు విగ్రహ ఏర్పాటు పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర నాయకులను ఆహ్వానించి త్వరలోనే విగ్రహ ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కాపులకు భవనం, నిర్మాణానికి 25 లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తానని చెప్పడం జరిగిందన్నారు. విగ్రహం ప్రారంభం రోజే కాపుల భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం కూడా జరుగుతుందన్నారు. కావలి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, మాజీ ఎయంసి చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి, బిజెపి, జనసేన నేతలు పాల్గొన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి కాపు సోదరులు అపూర్వస్వాగతం పలికారు. కావలి డిఎస్పీ వెంకట రమణ, పోలీసులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు తటవర్తిని అభినందించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, జులై 4 ప్రభాతవార్త** కావలి మం డల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షు డుగా ఎన్నికైన ప్రముఖ రియల్టర్ తటవర్తి రమేష్‌ను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శాలువ కప్పి అభినందించారు. గురువారం కావలి ముసునూరులోని ఎమ్మెల్యే కావ్య నివాసానికి నూతన అధ్యక్షుడుతో పాటు వైశ్య నేతలు తరలివెళ్లి ఎమ్మెల్యేని కలిశారు. ఆర్యవైశ్య సంఘానికి తన అండదండలు ఎల్లవేళలా వుంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి నూతన కమిటీ పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణంలో ఆర్యవైశ్య నూతన భవనం నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్‌ను కలిసిన జనసేనపార్టీ నెల్లూరు నగర అధ్యక్షులు



**నెల్లూరు అర్బన్,జులై4,ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఒ.ఆనంద్ ఐఏఎస్ ని గురువారం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జనసేనపార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.